


# సీరియల్ రాత్రులు

## మల్లి

రాత్రి—

ముసురు. మధ్యాహ్నమనగా ప కుంది. యింతట్లో వదిలేలాలేదు. కేశనకు్ర రేవు ఒడ్డువ తాటాకు పాకలో టేబిలూ— నిమీద గాలికి రెపరెపలాడే హరికెన్ లాం రూ— రేవు దాటే వాళ్ళకమ్మే టిక్కెట్ల ప స్తకాలూ వున్నాయ్. టిక్కట్లమ్మే రేవు గుమ స్తా వీర భద్రరావు కుర్చీలో ముడుచుకూర్చు డు. ఓ మూలగా రేవు నావ< నడిపే సిమ్మడు ముడుచు క్కూ-చోలేదు. వాడెప్పుడూ కూర్చునే ద్ధతిలో దొంతిరి కాళ్ళమీద కూర్చుని చుట్ట ాలుస్తూ రేవువేపు చూస్తూన్నాడు. రేవులో ర కి కట్టే సిన నావ< నీళ్ళ కదలికకి అటూ ఇటూ వూగుతోంది.

సిమ్మడి వొళ్ళు రోజా రంగు< మిస మిసలాడదు. పోనీ మేఘం రంగు< అన్నా మెరవదు. వాడిది మట్టిరంగు. నిజాని క్కా-డా వాడు మట్టిమనిషి—మురికి మనిషి.

కొత్తగా వచ్చిన గుమాస్తా వీరభ రరావుకి సిమ్మడి తంతు చూసి ఆశ్చర్య ంపింది. గోచీ, తలకి పాగా తప్ప యింకెక్కా-డా' గుడ్డముక్కా-లేని యీ వెధవ యీ చలిలో యెలా వుండగలుతున్నాడా!' అని.

"సిమ్మా చలెయ్యడం లేదూ?" అడిగాడు వీరభద్రరావు.

సిమ్మడు నవ్వాడు.

వెధవ నవ్వుతాడేవి<టి?

"ఆ గంగరాయి చెట్టు కొట్టేస్తే బాగుండు నోయ్. యీ చలంతా అదే సృష్టిస్తుంది."

యీసారి కూడా సిమ్మడు నవ్వేసి—

"దీన్నానుకునే దీవి పెళ్ళాం చెట్టు ఒక ర్తుండేదండి. పాపం ఆ మధ్య కూలిపోయిం దండి."

"ఏమిటీ?"

"చిత్తం.... మూడేళ్ళ క్రితవండి గాలి తుపాను రాలేదండీ ఆ తుపాను గాలికి పాపం ఆ పెళ్ళాం చెట్టు బాగా వాలి పోయిం దండి. అప్పట్నుంచీ యీ మొగుడు చెట్టుకి పాడై పోయిన పెళ్ళాం మీద అసహిం పుట్టేసి పచ్చగా ఆకులు కాసేదండి. వాలిన చెట్టుని మొన్నా మధ్య పుల్లల అడితీ అను మంతుడుగారు కొట్టించేసేరండి. ఆగాలి

తుపాను యేళకి నేనూ మా బాయ్యా సః ద్రంలో యిరుక్కుపోయామండి."

"ఏమిటీ!"

"ఔనండి బాబూ ఆ చలికి శరీరం చి రక్తం కారిపోద్దని భయం యేసిందండి."

సిమ్మడు చెప్పుకు పోతున్నాడు. వర్షం వుధృతంగా మారింది. ఆరిపోయిన చ వెలిగించి—

"బాబూ తమరు సిగరెట్టెలిగించరేటి? అని వేసిన సిమ్మడి ప్రశ్నకి వీరభద్రరా యిబ్బందిగా ముఖంపెట్టి—

"సిగరెట్లు ఐపోయాయ్ సిమ్మా!" అన్నాడు.

ఆ మాటకి సిమ్మడు చూరులోంచి లాగి కత్తిలా లేచి—

"మరి చెప్పరేం అర్జంటుగా డబ్బులి పారెయ్యండి క్షణంలో పట్టుకొస్తాను." అ చెయ్యి చాపాడు.

"కొట్టు పక్కనే వుందా?" వీరభద్రరావ గాడు.

"టూరింగ్ టాకీసు దగ్గరుంది గదండీ!"

"అంత దూరమెళ్తావా యీ వర్షంలో"

"పర్లేదు డబ్బులు పారెయ్యండి 'టీ' కూడ తెమ్మంటారేటి?" అనేసి చూరులో ఫ్లాస్కు దీసుకుని శోగ్గా బుజానికి తగిలించుకున్నాడు

వీరభద్రరావు సిమ్మడికి రెండు రూపాయిల నోటిచ్చి—

"మన బ్రాండ్ తెల్సుగా సిజర్స్ 'టీ ఫ్లాస్కునిండా పోయించు" అన్నాడు.

సిమ్మడు తల వూపి బోనులో ఎలకల ఆ పాకలోంచి బయటికి పరుగెత్తాడు. వాడెళ్ళాక—

"పాపం బండవెధవ" అని తిట్టాడు వీరభద్రరావు.

వీరభద్రరావు. అందంగా వుంటాడు. మొన్నటి వరకూ కాకినాడలో వుండేవాడు. కేశనకుర్రులో రేవు కాంట్రాక్టరు మృత్యుంజయుడుగారు కాకినాడ వచ్చినప్పుడు వీరభద్రరావుకి పరిచయమై మా రేవులో పని చూపిస్తాను రావయ్యా పంతులూ! అని లాక్కొచ్చాడు.

వీరభద్రరావుకి యీ వూరు యీ రేవు నచ్చింది. యీ పరిసరాల్లో పట్నం అంటూ ఏదీలేదు. ఏడెనిమిది మైళ్ళెళితే అమలాపురం వస్తుంది. గోదావరి చీలికల మధ్య కొంత చుట్టుకొలతలో వున్న భూమిమీద ఒక ఇరవై వూళ్ళు పట్టాయ్. అందులో ఒకటి యీ కేశనకుర్రు. యీ రేవు దాటితే అమలాపురం వస్తుంది.

సిమ్మడొచ్చాడు.

"టీ చాలా యేడిగా వుంది బాబూ ఓ కప్పు అర్జెంటుగా తాగెయ్యండి" అన్నాడు సిమ్మడు.

చలి—వర్షం. గాలి యీడ్చికొడ్తుంది. ఆడది మెత్తని చేత్తో చెంపని లాగి కొట్టినట్టు ఫీలయ్యాడు వీరభద్రరావు.

"బాబూ టీ"

టీ తాగి సిగరెట్ తీశాడు వీరభద్రరావు.

తను కూర్చున్న పాకలో తప్ప పరిసరాలంతా చీకటి. లాంతరు వేడి వెచ్చగా తగులుతుంది వీరభద్రరావుకి. యిలాంటి సమయాలు అందరి జీవితాల్లోనూ రావు అనుకున్నాడతను.

## 2

రాత్రి—

శీతాకాలం. వెన్నెల. చెంద్రుడూ-చుక్కలు గోదావరి నీళ్ళలో ముఖాలు కడుక్కుంటున్నాయ్.

వీరభద్రరావు యీ వూరొచ్చి సంవత్సరం దాటి కొన్ని నెలలైంది. యీ వూరు యీ జన్మకి విడిచి పెట్టనని మనసులో సర్దాగా శపథం చేసుకున్నాడు.

ఆ వెన్నెల రాత్రి అందంగా వుంది. అతని మనసులో ఆనందం గోదావరి అలల్లా కదలాడ్తుంది. అతనే కవై వుంటే మూడు శతకాలు రాసేవాడు. కానీ అతను కవికాదు. ప్రేమికుడు ఔను. నిజంగా ప్రేమించాడు. అతని ప్రేయసి తెల్లని లేసు తెర కప్పుకున్న అరబ్బురాణీలా వుంటుంది. కాస్సేపట్లో యిక్కడికొస్తుంది.

పాకలోంచి బయటికొచ్చి అవతలి రేవులోకి దృష్టి నిలిపాడు.

సిమ్మడి పడవ వద్దుకొస్తుంది.

అతని మనసులో మళ్ళీ పెద్ద ఆనందపు కెరటం. అదుగో పడవలో నిలబడి ఎలా చూస్తోందో చెంద్రుణ్ణి!

అతని ప్రేయసి పేరు ఏదో పురాణ గ్రంథంలోది. ఐనా తనకిష్టంగానూ అందంగానూ వుంటుందా పేరు.

'ఊర్మిళ' అందంగా లేదూ యీ పేరు?

"ఆ యెదవ నావకి రిపేరొచ్చాక యీ పడవకి కర్రెయ్యలేక సత్తన్నా బాబూ" నసుగుతూ పడవని రాటకి కడుతున్నాడు సిమ్మడు.

తెల్లచీరలో పడవలోంచి దిగిన ఊర్మిళ తన వేపొస్తోంది. తను పాకలోకెళ్తే తన ననుసరించింది.

"అలా చూస్తున్నారేం యెలా వున్నాను?"

"ప్రపంచంలో అందమంతా యీ పాకలోకి తీసుకొచ్చావని మురిసిపోతున్నాను."

సిగ్గుపడింది ఊర్మిళ.

"నిద్రొస్తోందా?"

"ఛ"

"తలంటుకున్నావా పట్టుజుట్టు రేగింది?"

"ఔను యివాళ గోకులాష్టమి."

"ఆ పొట్లం ఏవిటి?"

"బొబ్బట్లు మీ కోసం."

నవ్వాడు. పొట్లాం తీసుకున్నాడు.

"గెడ్డంమెందుకు అలా పెంచుతున్నారు?"

"విరహ గీతాలు రాద్దామని?"

"మిమ్మల్నేం బాధ పెట్టాను?"

"లేదు నేనే పడ్తున్నాను. ప్రతీవారం ఒక రాత్రి తప్ప మనం కల్సుకోవడం వీలు కావడం లేదని."

## 3

రాత్రి—

పగలంతా ఎండలు కాశాయ్. ఆ వేడిగాలి గోదావరి మీంచి యింకా ప్రసారం ఔతున్నట్టే వుంది.

అతనిప్పుడు పూర్వంలా లేడు. చాలా సీరియస్‌గా మారిపోయాడు. రిజర్వుడుగా కూడా వుంటున్నాడు.

"బాబూ టీ తెచ్చేను." సిమ్మడు.

"కూర్చో సిమ్మా నీకో కథ చెప్తాను."

కూర్చున్నాడు సిమ్మడు.

"యిది కథ కాదు సిమ్మా! నాలోంచి ఉద్భవించిన ఊహలు—కలలు."

ఆ దీపం వెలుగులో నల్లని గెడ్డంతో సిగరెట్టు కాలుస్తూ ఏదో చెప్తున్న అతన్ని అలా చూస్తూ కింద ఓమూల కూర్చున్నాడు సిమ్మడు.

"ప్రేమ అనేది అమృతం అటోయ్ సిమ్మా! అది ఎప్పుడన్నా విషమిస్తే తియ్యటి విషంగా కూడా మార్తుందట.

నా విషయంల్లో ఆ పరిస్థితింకా రాలేదు. యిక రాదు.

నా ప్రేయసి దేవతయ్యా! నిన్న రాత్రి మేమిద్దరం అలా హిమాలయాల్లో కెళ్ళాం

ఊహల్లో, కాశ్మీరులో యాపిల్ కాయలు తిన్నాం. షాఫరిన్ (కుంకుమ పువ్వు) చెట్ల మధ్య నిద్రపోయాం.

నా ఊహకి ఆమె ఆకృతి. నా ఆజ్ఞ ఎప్పుడూ శిరసావహించి తీరుతుందా?

నిజంగా ఆమె నా పాలిట అదృష్ట దేవతోయ్. జన్మజన్మలకూ ఆమే కావాలి నాకు.

నువ్వెవర్నన్నా ప్రేమించావా సిమ్మా? లేదా! ఓసారి ప్రేమించిచూడు. నీ మనసెలా అలజడి చేస్తుందో నీకు స్పష్టంగా తెలుస్తుంది. నిజం సిమ్మా పచ్చి నిజం."

## 4

రాత్రి—

"ఏమండీ నావ కో టిక్కెట్టిస్తారా?"

తలెత్తిచూశాడు. నవ్వి—

"రా ఏమిటీ హాస్యం! ఆలశ్యమైందేం?"

"అద్దంకులొస్తున్నాయ్."

"కూర్చో."

"ఎక్కువసేపుండను వెళ్ళాలి."

"అలాగే లే. రా కూర్చో టీ తెప్పించనా?"

"వద్దు. తాగితే మళ్ళీ నిద్రరాదు."

"నా ఊహల్లో తేలి జాగారం చెయ్యడంలో ఆనందం వుండదా?"

"నిత్యం మీ ఆలోచనల్తోనే గడుపుతాను."

"ఏం ఆలోచిస్తున్నావ్?"

"మీ భార్యని ఎప్పుడౌతానా అని."

"మళ్ళీ వారం యిదే సమయానికి మనం భార్యాభర్తలం. నేను కర్మేచ—ధర్మేచ—అర్థేచ—మోక్షేచ నాతిచరామీ అని కూడా చెప్తాను మాంగల్యం కడుతూ."

"నాతో యెప్పటికీ యిలానే వుంటారు కదూ!"

"ఈ దేహం వున్నంతకాలం నీ స్పర్శతోనే గడుపుతాను. ఆత్మ అంతం కానంత కాలం నీలో లీనం ఐవుంటాను సరా!"

ఆ క్షణం అతనిలో లీనం అయింది ఊర్మిళ.

ఆమెని అవతలి రేవుకి సాగనంపి రమ్మన్నాడు సిమ్మణ్ని.

ఊర్మిళ యెక్కిన సిమ్మడి నావ గోదావరి మధ్యకెళ్ళేసరికల్లా గాలి వుధృతమై ఆకాశంలో మబ్బులు నల్లగా కమ్ముకున్నాయ్.

వీరభద్రరావు చాలా భయపడిపోయాడు. కానీ క్షణాల్లో మళ్ళీ అతనికి ధైర్యం వచ్చింది.

ఈ రేవులో పని చెయ్యక పూర్వం సిమ్మడు సముద్రంలో చేపలుపట్టేవాడు. చిన్నప్పటినుంచీ వాడు నావకి కర్రెయ్యడంలో నేర్పరి. పర్లేదు వాడు ఊర్మిళని క్షేమంగా దించుతాడు.

ఒడ్డున కూర్చుని సిగరెట్ వెలిగించాడు.

గంటకి సిమ్మడి నావ యీ ఒడ్డుకొచ్చింది.

"యెదవగాలి బాబూ! ఈ అందమైన అమ్మాయిగార్ని నావెక్కించుకొనేసరికి దానిక్కూడా అసూయ పుట్టేసింది" నావని ఒడ్డుకు చేరేస్తూ అన్నాడు సిమ్మడు.

"నువ్వు చాలా ధైర్యస్థుడివోయ్ సిమ్మా! టీ తాగుదామా?"

"ఊఁ దబ్బులియ్యండి బాబూ! అర్నిమిసం."

సిమ్మడు ఫ్లాస్కు తీసుకెళ్ళి పావుగంటలో టీ, సిగరెట్లూ పట్టుకొచ్చాడు.

టీ తాగి సిగరెట్ కాలుస్తూండగా సిమ్మడడిగాడు—

"బాబూ! యీ అమ్మాయిగార్ని మీరు మనువాడతన్నారా?"

"ఔనోయ్.... నేనే నీకు చెప్దామనుకుంటున్నాను. వచ్చేవారం ఇదేరోజు పెళ్ళి. నువ్వే పెళ్ళి పెద్దవి."

"బాబూ...."

"ఏమిటోయ్ ఏమిటలా సందేహిస్తున్నావ్ చెప్పు?"

"ఆ అమ్మాయిగార్ని మీరు....మ....నువాడొద్దు బాబూ!"

"ఏమిటీ?"

"ఔను బాబూ! మీ కిద్దరికీ మధ్య గోదారుంది."

"అర్థం గావట్లా."

"ఆమెని ఆ ఒడ్డునే వుంచండి బాబూ! గోదావరి దాటించి తీసుకురాకండి."

"ఏం ఎందుకని?"

"ఆ పిల్ల మీకు తగదు....మీ కసలు జోడీ కాదని నా అనుమానం."

"ఏ పరంగా?"

"ఆమె మీరనుకున్నంత మంచిది కాదు."

"నాకు వివరంగా చెప్పు సిమ్మా!"

గిరిజా రేడియో స్టోర్స్
[సాంబయ్యా రేడియో షాపు]
రాజగోపాలాచారి వీధి,
విజయవాడ - 2.

అన్ని రకముల క్రొత్త రేడియోలకు
అన్ని రకముల రేడియోలు రిపేరు చేయించుకొని
ఒక సంవత్సరం గ్యారంటీ పొందుటకు
పై కంపెనీ వారిని సంప్రదించండి.

టేపు రికార్డర్సు, స్టీరియో సెట్స్, రేడియోగ్రామ్స్
రిపేరింగ్ మా ప్రత్యేకత

"పొద్దున్నే చెప్తాను. ఇప్పుడు పడుకో పోతే తెల్లవారుజామునొచ్చే జామికాయ పై కిళ్ళు ఒడ్డు చేర్చడానికి మెలుకువ రాదు.

"పర్లేదు సిమ్మా యీ రాత్రికి యి విషయం వివరంగా చెప్పి పాకలో పడుకుందువు రా."

"వద్దు బాబూ! వల్లగాలి శరీరానికి తగల పోతే నాకు నిద్రట్టదు యెదవది. బాబూ మీ యిసయం తెల్సా...నేను పుట్టడమే నావలో పుట్టాను" అనేసి ఒడ్డున కట్టివున్న నావ వేపెళ్ళిపోయాడు పడుకోవడానికి.

వీరభద్రరావు పాకలోకెళ్ళి టేబిలుముందు కుర్చీలో కూర్చున్నాడు. సిగరెట్ నోట్లోపెట్టుకుని హరికెన్ లాంతరు మంట తగ్గించాడు.

సిమ్మడీ విషయం చెప్పిన దగ్గర్నుంచీ అతని మనసులో పెద్ద తుఫానులాంటిది రేగింది. విలవిల్లాడిపోతున్నాడు.

సిమ్మడు చాలా మంచివాడు. వాడలా అన్నాడంటే ఏదో వుంది. ఏదీ లేకండా యేదీ కాకండా వాడనడు.

ఏమై వుంటుంది?

ఊర్మిళ చెడిపోయిందా??? ఛ....ఛ.... ఊర్మిళ చెడిపోతుందా?

ఆడదానిలో యే చిన్నచిన్న లోపాలున్నా స్వల్పంగా చెప్పేస్తారు జనం.

"ఈ అమ్మాయికి మూర్ఛ రోగం వుందండీ!"

"పాపం యీ పిల్లకి వేపకాయంత పిచ్చి ఉంది."

ఇలా....ఇలా. కానీ, స్త్రీ శీలం పరంగా యేదైనా విషూ వుంటే దాని గురించి సన్నగా గుసగుస లాడుకుంటారు. లేదా వూపిరిపీల్చి ఆగి, ఆగి చెప్తారు కర్ణాకర్ణిగా. సిమ్మడలానే చెప్పాడు. ఔను. అలాగే వివరించాడు.

ఐతే ఊర్మిళ చెడిపోయిందా?

ఔను చెడిపోయుంటుంది నిస్సందేహంగా.

ఏ కారణం కొడుకుతోనో—యింటి గోడలమీద వారం వారం వచ్చి సంతకాలు పెట్టే మలేరియా డిపార్టుమెంటు ఉద్యోగితోనో సంబంధం చెడి తను చెడిపోయి వుంటుంది.

ఆ రాత్రి ఎంతకీ నిద్రపట్టలేదు వీరభద్రరావుకి.

గాలి పెద్దగా వీస్తుంది. వర్షం ప్రారంభమైంది.

రెండుగంటలుగా గాలి వీస్తూ దభ దభా వర్షం కురుస్తూనే వుంది.

పాకంతా వర్షం. తను కప్పుకున్న మిలటరీ రగ్గుమీద పడ్తుంది వర్షధార.

యింత వర్షంలో సిమ్మ డెక్కడున్నాడబ్బా!

పెళపెళా శబ్దం.

గబుక్కున లేచి తలమీద టవలు వేసుకుని లాంతరు పట్టుకుని బయటి కొచ్చాడు. రెండు కొబ్బరిచెట్లు కూలిపోయాయ్. గోదావరి నీరు పొంగుతుంది. నురుగులు కక్కుతుంది. దాదాపు వడ్డువరకూ వచ్చేసింది.

మరి సిమ్మడి నావేదీ?

ఏమో ఒడ్డున కట్టివున్న నావ ఎక్కడా కన్పించడంలేదు. నీరు చూస్తే పాకంచాల వరకూ వచ్చేసింది.

కొంచెం ముందుకి నడవబోయి బురదలో జారిపడ్డాడు. లాంతరు కింద పడిపోయి కిరోసిన్ నేలమీద ఒలికింది. కాలివేళ్ళు బురదలో గుచ్చి నెమ్మదిగా లేచాడు.

రాన్రాను గోదావరి పైపై కొస్తుంది. మరి కొన్ని ఘడియల్లో రేవుకి టిక్కట్లిచ్చే తన పాక కూడా మునిగిపోవచ్చు.

సిమ్మ డేమయినట్టు?

సిమ్మడు.........చనిపోయాడు. గోదావరి సిమ్మడిని మింగేసింది. వీరభద్రరావుకి ఊర్మిళ విషయం విశదీకరించనీకండానే తనలో యిముడ్చుకుంది, గోదావరి.

## 5

రాత్రి పది ఐంది. "ఎక్కడికే బయల్దేరావ్?" ఊర్మిళ సవతితల్లి గుమ్మంముందు దెయ్యంలా అడుగుతుంది, రాక్షసిలా పళ్ళు బయటపెట్టి.

"అమ్మా అక్కయ్య మెలలో పసుపు తాడు కట్టిన మంగళసూత్రం వుంది." ఊర్మిళ తమ్ముడు చెప్తున్నాడు.

"ఏమిటే నిజమా?"

"నిజం అమ్మా! కంసాలి భద్రయ్యకి పది రూపాయలిచ్చి చేయించిందట."

"నిజం చెప్పవే యెక్కడికి?"

"అవతలి ఒడ్డుకి." నిజం చెప్పింది ఊర్మిళ.

"ఏముందక్కడ? యెవడున్నాడక్కడ? దేనికి?"

"నా స్థానానికి నా భర్త వున్నాడక్కడ, అతనితో జీవితానికి."

"ఐతే మళ్ళీ నువ్వీ ద్వారబంధం తొక్కక్కర్లేదమ్మాయ్" గదిలోంచి బయటికొచ్చిన ఊర్మిళ తండ్రి అన్నాడు.

"సరే" నిశ్చయంగా అని బయల్దేరింది ఊర్మిళ. ఊర్మిళ కొత్తబట్టల్లో పట్టు బొమ్మలా వుంది. ఆమె నడకలో పెళ్ళినడక, ఆమె ముఖంలో పెళ్ళి సిగ్గు, ఆమె అంతర్యంలో పెళ్ళిపీటలమీద పొందే అనుభూతి.

కేళనకుణ్ణు రేవు ఒడ్డు చేరింది ఊర్మిళ.

మొన్నగోదావరి పొంగినప్పుడుపాతపాక కూలిపోయినట్టుంది. కొత్త పాకవేశారు.

పాకలో టేబిలూ — హరికెన్ లాంతరూ - టిక్కెట్ల పుస్తకాలూ—టేబిలుమీద తల పెట్టుకు నిద్రపోతున్న గుమాస్తా.

"నమస్కారం వీరభద్రరావుగారూ!"

ఆ మాటకి తలెత్తి చూసిన వ్యక్తిని చూసి ఖిన్నురాలయింది ఊర్మిళ. అతను వీరభద్రరావు కాదు. యెవరో!

"వీరభద్రరావుగారు యీ వూర్నుంచి వెళ్ళిపోయి వారం ఐందండి. నా పేరు హరిబాబు. రేవు కాంట్రాక్టరు మృత్యుంజయుడిగారి మేనల్లుడ్ని."

"అలాగా!" అని నిలబడిపోయింది.

ఆమెకిప్పుడు ఏటు వెళ్ళడానికీ దారి తెలీడంలేదు. గోదావరివేపు చూసింది. ప్రసవానంతరం నిద్రపోయే తల్లిలా చల్లగా నిద్రపోతున్నట్టుంది. అవతలి ఒడ్డు మసగ్గా కన్పిస్తోంది.

* * *

అసలు సిమ్మడు చచ్చిపోకండా వుంటే వీరభద్రరావుకి చెపుదామనుకున్న విషయం.

"బాబుగారూ! ఇంత రాత్రియేళ మీదగ్గరి కొచ్చే యీ అమ్మ పెళ్ళయ్యాకా మీతో సంసారం సేత్తదా అని నా అనుమానం. మొన్న యీమె యిసయం కనుక్కుందా వని, నావకి కర్రేత్తూ యెయ్యాలనే ఆయమ్మ రొమ్ముమీద సెయ్యేత్తే "సచ్చినోడా ఒంటిరి మడిసిమీద సెయ్యేత్తావా?" అని తిడద్దని చూసేను. కానీ తిట్లేదు బాబుగారూ "సిమ్మడూ నావేటీ యిలా కదుల్తుంది'' అందంతే. ఈ అనుమానాలు నన్ను పీకి నిన్నరాత్రలా అన్నాను. అంతేగానీ యీ అమ్మ సెడిపోలేదు. సెడిపోద్దేమో తిన్నగా కాపరం సెయ్యదేమో అనుకున్నానంతే. అంతే బాబుగారూ అంతే....అంతే" □